'గీత గోవిందం' ను

గుర్తుచేస్తున్న

'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్!




4లో.


RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



సంపుటి - 1 సంచిక - 183 మంగళవారం 9 జూలై 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులలో టెన్షన్



- బదిలీల వ్యవహారం కొనసాగుతోంది
- యధా స్థానంలో ఉండేందుకు కొందరి ప్రయత్నాలు

> పైరవీలు జోరుగా సాగుతున్నప్పటికీ
> ఎంతమంది యధా స్థానంలో ఉంటారో
> ఎంతమంది బదిలీల్లో వెళ్తారో
> అయోమయ పరిస్థితి నెలకొంది
> వ్యాపించిన వైద్య సేవల కొరత
> ప్రైవేట్ ఆస్పత్రులకు బాధితుల వలస

### వైద్య సేవలకు ఆటంకం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బదిలీల నుంచి తప్పించుకొని యధా స్థానంలో ఉద్యోగం కొనసాగించాలని ఆలోచనతో ఆస్పత్రులను వదిలిపెట్టి పైరవీలు చేతబట్టి వైద్యులు వ్యవహరిస్తున్నారు. దీంతో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందక ఆటంకం ఏర్పడుతుందని బాధ్యత వర్గాలు ఆరోపిస్తున్నాయి.

### ప్రైవేట్ హాస్పిటల్ లకు మరింత గిరాకి పెరిగింది

వైద్యులు పైరవీలో పడి ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తూ వైద్య సేవలు నిరాకరించడంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులు చుట్టుప్రక్కల ప్రైవేట్ హాస్పిటలకు పరుగులు పెడుతున్నారు. దీంతో డిజిటల్ వైద్య సేవలు, స్కానింగ్, ఎక్స్ రేలు, రక్త, మూత్ర పరీక్షలు పేరిట బాధితుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ హాస్పిటల్లో మరింత గిరాకి పెంచుకుంటున్నాయని చర్చ జరుగుతోంది. బదిలీల ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి అయితే తప్ప మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందే అవకాశం లేకపోయింది.

### అర్హతను బట్టి ప్రభుత్వమే నిర్ణయిస్తుంది..

డాక్టర్లుగా ఎంతకాలం విధులు నిర్వర్తించాలో ఆ నిబంధనల ప్రకారం డాక్టర్లు ఆయా స్థానాలలో బాధ్యతలు నిర్వర్తిస్తారు. అనంతరం ప్రభుత్వ ఆదేశానుసారం బదిలీ చేసిన చోటుకు వెళ్లి ఉద్యోగస్తులు పనిచేయడం ప్రభుత్వ నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది. అలాంటి నిబంధనలకు విరుద్ధంగా పైరవీలు చేస్తూ, వైద్యశాఖలోని ఉన్నతాధికారులు, రాజకీయ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ జోరుగా పైరవీలు మొదలుపెట్టారు.

**వరంగల్, జులై 8,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లకు కొత్త టెన్షన్ మొదలైంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య శాఖలో ఎక్కువ సమయం పాటు పనిచేస్తున్న డాక్టర్లని బదిలీ చేయడానికి ప్రణాళికలు రూపొందించింది. గత 10 రోజుల క్రితం మొదలైన ఈ కొత్త టెన్షన్ డాక్టర్లకు దాదాపు ఈనెల 15వ, తారీఖు వరకు ఉంటుందని ప్రచారం జరుగుతుంది. ఈ పరిస్థితులలో కుటుంబానికి దగ్గరగా ఉంటూ, ఉద్యోగ అవకాశానికి వీలుగా ఉన్నచోటే పని చేయాలని డాక్టర్లు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. వరంగల్ జిల్లాలోని ఏరియా ఆసుపత్రులలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లు బదిలీల వేటు వారిపై పడకుండా పైరవీలు చేసే ప్రయత్నంలో పడ్డారు. ఈ పైరవీలు ఫలించి ఎంతమంది డాక్టర్లు ఎలా స్థానంలో ఉంటారో.. ఎంతమంది డాక్టర్లు బదిలీపై వెళతారో చూడాల్సిందే.

# వైఎస్ ఆశయాలు మోసినవారే అసలైన వారసులు

## మంగళగిరిలో వైఎస్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్

**కడప పార్లమెంట్‌కు ఉపఎన్నికలు జరుగుతాయనే ప్రచారం జరుగుతోందన్న తెలంగాణ సీఎం**
**కడపకు వచ్చి షర్మిల కోసం, కాంగ్రెస్ కోసం పని చేస్తానని హామీ**
**సర్పంచ్ కూడా గెలవని ఏపీలో... షర్మిల బాధ్యతలు చేపట్టారని ప్రశంస**



మంగళగిరి **జులై 8,(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, వైఎస్సార్ సీపీ అధినేత జగన్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్%ొ% ఈ ముగ్గురూ మోడీ పక్షమేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఏపీలోని మంగళగిరిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో ప్రతిపక్షం లేదనీ, అంతా పాలకపక్షమేనని ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన పోరాడుతున్నది కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల మాత్రమేనని చెప్పారు. 1999లో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పోషించిన పాత్రను ప్రస్తుతం షర్మిల పోషిస్తున్నదని అభివర్ణించారు. వైఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన వారే ఆయనకు నిజమైన వారసులవుతారు%ొ% అంతే గానీ ఆయన పేరుతో రాజకీయ వ్యాపారాలు చేసేవారు కాదని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించేందుకు ముళ్ల బాటను ఎంచుకున్న షర్మిలకు తామంతా అండగా నిలబడేందుకే మంత్రివర్గ సభ్యులతో కలిసి వచ్చినట్టు తెలిపారు. కడప లోక్సభ సీటుకు ఉప ఎన్నిక వస్తే ఎన్నికల ప్రచారంలో గల్లీ గల్లీ తిరగడానికి తానే వస్తానని రేవంత్ తెలిపారు. 2029లో ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనీ, దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్ లేని లోటు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నదని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది అభిమానులున్న వైఎస్ఆర్, చట్టసభలకు కొత్త వారు వస్తే ప్రోత్సహించే వారని గుర్తుచేశారు. ప్రతి పోరాటానికీ ఒక సమయం వస్తుందన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

మిగతాది 2లో...



# ఉపాధి అవకాశాలే లక్ష్యం

## స్కిల్ వర్సిటీ ఏర్పాటుపై ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వండి

## అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్:జులై 8,(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాల నాటికి స్పష్టమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ప్రతిపాదనలు అందించిన 24 గంటల్లోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో ఈ అంశంపై వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో కలిసి ముఖ్యమంత్రి గురువారం చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతోపాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

మిగతాది 2లో...

# రేవంత్ రెడ్డి గారూ... ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకోండి, లేదంటే ప్రజలు తిరగబడతారు

: కేటీఆర్ హెచ్చరిక

పీర్జాదిగూడలోని నిర్మాణాల కూల్చివేతపై కేటీఆర్ ఆగ్రహం

2008లో వైఎస్ హయాంలో ప్లాట్లను క్రమబద్ధీకరించారన్న కేటీఆర్

మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇప్పుడు ఇళ్లను కూల్చి వేయించారని ఆరోపణ



2లో.

# తిట్లు, ఆరోపణలు బంద్ చేద్దాం

సిరిసిల్ల, **జూలై 8,(జర్నలిస్ట్ వార్త):**
ఎన్నికలైపోయినందున ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దామని, రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధి పైనే ఫోకస్ చేద్దామని అన్ని పార్టీలకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని, గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యమని, ఈ విషయంలో కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత తాను తీసుకునేందుకు సిద్ధమని కేంద్ర బండి సంజయ్ అన్నారు. సోమవారం సిరిసిల్లకు విచ్చేసిన బండి సంజయ్‌కు బీజేపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్నూరుకాపు సంఘ కల్యాణ మండపానికి రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కల్యాణ మండపం ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్‌ను సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ%ఔ%కుల సంఘం ఆఫీస్‌ను నిర్మిస్తే ఆ సంఘంలోని నాయకులకే ఉపయోగపడుతుందని, కానీ కుల సంఘాల తరపున కల్యాణ మండపాలు నిర్మిస్తే ఆ కులంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని, ఇలాంటి వాటికి మాత్రమే ఎంపీ లాడ్స్ నిధులిస్తున్నామన్నారు. ఏ కుల సంఘమైనా సరే%ఔ%ఆ కులంలోని పేదలకు సహాయ



సహకారాలు అందిస్తూ ఆదుకున్నప్పుడు మాత్రమే కుల సంఘాలకు మనుగడ ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.
తాను వారిలో ఒకడినిని, మున్నూరు కాపు సంఘం చేపట్టే ప్రజోపయోగ పనులకు తనవంతు పూర్తి సహాయ సహకారాలందించేందుకు సిద్ధంగా ఉన్నానని, మున్నూరుకాపు సంఘం పెద్దల ప్రతిపాదన మేరకు కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తానని బండి సంజయ్ తెలిపారు. రెండోసారి ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించడంలో సిరిసిల్ల జిల్లా ప్రజల భాగస్వామ్యం ఉందని, గెలవడంవల్లే మోదీ కేబినెట్‌లో చోటు దక్కిందని, జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని బండి హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం, రవాణా, జాతీయ రహదారులు, రైల్వేశాఖలతోపాటు సంక్షేమ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ఆయా రంగాల నుండి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే గ్రామాలు అబివృద్ధి చెందుతాయని, కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రాణి రుద్రమ, ఎర్రం మహేశ్, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానంతరం బండి సంజయ్ వీర్నపల్లి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది.

# వైఎస్ ఆశయాలు మోసినవారే అసలైన వారసులు

(మొదటి పేజి తరువాయి)
రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆ దిశగా రెండు రాష్ట్రాల కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ తనకు ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా అవకాశమిచ్చి రాజకీయ ఓనమాలు నేర్పించడం వల్లే తాను ఈ రోజు ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని విక్రమార్క ఈ సందర్భంగా చెప్పారు. వైఎస్ ప్రజల హదయాల్లో నిలిచిన నాయకుడని కొనియాడారు. పాలకులు ఎలా ఉండాలో చూపించిన గొప్ప నాయకుడని కీర్తించారు. ఆరోగ్యశ్రీ పథకం తెచ్చిన మార్గదర్శకుడు, పాదయాత్రలో రైతుల బాధలు చూసి ఉచిత విద్యుత్ కోసం తొలి సంతకం చేసిన దార్శనికుడు. ఫీజు రీయింబర్స్ మెంట్ తెచ్చిన విద్యావేత్త వైఎస్ఆర్ అని తెలిపారు. ఆయన ఆలోచన, మాటలు, వేసిన బీజాలు నేడు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని భట్టి తెలిపారు. గాంధీభవన్ వైఎస్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డిమాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అందించిన సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకూ వైఎస్ స్ఫూర్తి అని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా వై.ఎస్ పని చేశారని గుర్తుచేశారు. ఆ లక్ష్యం కోసం కృషి చేసే వారే వైఎస్కు నిజమైన వారసులని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్లో నిర్వహించిన వైఎస్ 75వ జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ తదితర నాయకులతో కలిసి సీఎం పాల్గొన్నారు. వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి చేసిన పాదయాత్రే %ఔ%రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి రాహుల్ యాత్ర కారణమైందని తెలిపారు. లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఆయన రాణిస్తున్నారని చెప్పారు. ప్రధాని పదవికి రాహుల్ ఒక అడుగు దూరంలో ఉన్నారనీ, ఆయన ప్రధాని కావడం చారిత్రక అవసరమని అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి రాహుల్ను ప్రధాని చేయాలని సూచించారు. ఆయన నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్లే వారు వైఎస్ వారసులు కాబోరని స్పష్టం చేశారు. మూడేండ్లుగా పీసీసీ అధ్యక్షుడిగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నానని రేవంత్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చినట్టు తెలిపారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)
యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందించేలా నైపుణ్య విశ్వవిద్యాలయం కృషి చేయాల్సిన అవసరముందని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఇందుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఐఎస్‌బీ తరహాలో ఒక బోర్డు ఏర్పాటు అంశం ఈ సందర్భంగా చర్చకొచ్చింది. స్కిల్ యూనివర్సిటీలో ఉండాల్సిన కోర్సులు, బోధన ప్రణాళికపై సమగ్ర అధ్యయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థికపరమైన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరికులమ్, కోర్సులకు సంబంధించి మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని తెలిపారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున, ప్రతీ ఐదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది? ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టగలదా అనే అంశాలపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులతో కన్సల్టెన్సీ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమలశాఖ నోడల్ డిపార్ట్‌మెంట్‌గా ఉంటుందని సీఎం తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్‌రెడ్డి, విష్ణువర్దన్‌డ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ సతీష్‌రెడ్డి, భారత్ బయోటెక్ హరిప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడున్న సిబ్బందితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, శ్రీధర్‌బాబు తదితరులు గ్రూపు ఫొటో దిగారు.

# కాంగ్రెస్ లో పదవుల పండగ

## 35 కార్పోరేషన్లకు చైర్మన్‌ల నియామకం

**హైదరాబాద్:జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన నామినేటెడ్ పోస్టులపై నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
కాగా ఈ ఏడాది మార్చి 16న 37 మందికి వివిధ శాఖల్లో చైర్మన్లుగా ప్రకటిస్తూ సీఎంవో వర్గాలు ఓ నోట్ రిలీజ్ చేశాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నియామకాలకు బ్రేక్ పడగా.. తాజాగా విడుదలైన నియామక ఉత్తర్వులతో కాంగ్రెస్ నేతల్లో సంతోషం నెలకొంది. తాజాగా విడుదలైన జీవో ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని 35 కార్పోరేషన్లకు కొత్త చైర్మన్లను నియమించనున్నారు.

ఎండీ రియాజ్: తెలంగాణ స్టేట్ గ్రంథాలయ పరిషద్
పోడెం వీరయ్య: తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్
కాల్వ సుజాత: తెలంగాణ స్టేట్ అరవైశ్య కార్పోరేషన్
ఆర్ గురునాథ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పోరేషన్
ఎన్ గిరిధర్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్
జనక్ ప్రసాద్: తెలంగాణ స్టేట్ మినిమమ్ వేజస్ అడ్వైజరి బోర్డ్
ఎం విజయ బాబు: తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్
చల్లా నరసింహా రెడ్డి: తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ లిమిటెడ్
కె. నరేందర్ రెడ్డి: శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
ఇ.వెంకట్రామి రెడ్డి: కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
రాంరెడ్డి మల్రెడ్డి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ
. జబ్బార్: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ :
నాయుడు సత్యనారాయణ : తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్
అనిల్ ఎరావత్: తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
నిర్మల జగ్గారెడ్డి: తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కార్పొరేషన్ లిమిటెడ్
ఐతా ప్రకాష్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్
మన్నె సతీష్ కుమార్ : తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్
తెలంగాణ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఎన్.ప్రీతమ్
తెలంగాణ స్టేట్ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నూతి శ్రీకాంత్
తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ ట్రైబల్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా బెల్లయ్య నాయక్
తెలంగాణ స్టేట్ గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా కె.తిరుపతి
మోస్ట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా జె.జైపాల్
తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా పలేల్ రమేశ్ రెడ్డి.
తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎం.ఏ.ఫహీం
తెలంగాణ స్టేట్ ఉమెన్స్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా బంద్రు శోభారాణి
తెలంగాణ స్టేట్ వికలాంగుల కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఎం.వీరయ్య
తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా కె.శివ సేనారెడ్డి.
తెలంగాణ సంగీత నాట్య అకాడమీ చైర్మన్ గా అలేఖ్య పుంజల.
తెలంగాణ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఎస్. అన్వేష్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి ఛైర్మన్ గా. కాసుల బాలరాజు
తెలంగాణ రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల ఛైర్మన్ గా జంగా రాఘవరెడ్డి
తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ గా మనాల మోహన్ రెడ్డి
తెలంగాణ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గా రాయల నాగేశ్వరావు రావు
తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్
తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘ ఛైర్మన్ గా మెట్టు సాయి కుమార్

## నేటి నుంచి సిఎం రేవంత్

# జిల్లాల పర్యటన

### నేడు సొంత జిల్లాలో పలు కార్యక్రమాలకు హాజరు



**హైదరాబాద్:జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఇందులో భాగంగా నేడు తన సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరనున్నారు. మ. 12.45 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుంటారు.
మ. 12.45 నుంచి ఒంటి గంట వరకు కలెక్టరేట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఉమ్మడి జిల్లా ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో అభివృద్ధిపై సమీక్షా నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.45 వరకు భూత్పూర్ రోడ్డులోని ఏఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి తిరిగి హైదరాబాద్‌కు బయల్దేరుతారు.

## రేవంత్ రెడ్డి గారూ... ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకోండి,

# లేదంటే ప్రజలు తిరగబడతారు

**హైదరాబాద్:జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లోని భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా లేఖ రాశారు.
మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇళ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ జరిపించాలని సూచించారు. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తోన్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండని ముఖ్యమంత్రికి సూచించారు. లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవన్నారు.

### ఇదీ జరిగిందంటూ కేటీఆర్ వివరణ

అమాయక ప్రజలకు ఈ ప్లాట్లను అమ్మింది కాంగ్రెస్ నాయకులు రాందాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబమని తెలిపారు. 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ ప్లాట్లను క్రమబద్ధీకరించారని తెలిపారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్వోసీ జారీ చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలామంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇళ్లను నిర్మించుకున్నట్లు చెప్పారు. కానీ సుధీర్ రెడ్డి అధికారులను వేధించి... అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇళ్లను ఈ రోజు కూలగొట్టించాడని మండిపడ్డారు.
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణపురం కాలనీ ప్లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ప్లాట్ ఓనర్స్‌కు మేలు చేసిందన్నారు. కానీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ప్లాట్ ఓనర్స్ ఇళ్లను కూల్చివేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయమని హెచ్చరించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక వెంటనే ఆ ప్లాట్ ఓనర్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.
తమ పార్టీకి చెందిన మేయర్ జక్క వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. మేం కూడా ఇలా వేధించాలనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీ సహా చెల్లిస్తామని హెచ్చరించారు. తమ నాయకులను, మేయర్‌ను, కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

# రహదారిపై బైఠాయించిన నేతలు

- ఎస్సై మరణానికి కారణమైన వారిని శిక్షించాలి - బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- ఏజెన్సీ ప్రాంత రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ గౌడ్



**నర్సంపేట, జులై 8,(జర్నలిస్ట్ వార్త):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన తెలిసిందే. సోమవారం ఎస్సై ఆత్మహత్యకు కారణమైన వారిని తక్షణమే చట్ట ప్రకారం శిక్షించాలని ఏజెన్సీ ప్రాంత నేతలు అశ్వరావుపేట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆయన ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించే స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసులు ఇబ్బందులకు గురి చేశారని, తన మరణ వాంగ్మూలంలో తెలిపారు. ఒకే డిపార్ట్మెంట్ కు చెందిన పోలీస్ అధికారిగా వారిని గుర్తించకుండా, వారి మార్గంలో నడుచుకోవాలని ఆదేశించి, తాను ఒప్పుకోకపోవడంతో కక్షపూరితంగా వ్యవహరించి ఆయన మరణానికి కారణమైన వారిని శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఏజెన్సీ ప్రాంత రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ గౌడ్ హెచ్చరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజకు అవగాహన కల్పించడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా






**వరంగల్, జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ సైబర్ క్రైమ్స్ విభాగం అధ్వర్యంలో కమిషనరేట్‌కు చెందిన సైబర్ వారియర్లతో వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ విభాగం అధికారులు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సైబర్ వారియర్లు పాల్గోన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ల వారిగా నమోదయిన సైబర్ నేరాలపై ఆరా తీశారు. సైబర్ నేరాల నియంత్రణకై సైబర్ వారియర్లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితుల సొమ్మును దోచుకొని, బాధితుల ఫిర్యాదుతో సైబర్ నేరస్థుడికి సంబంధించి బ్యాంక్ ఖాతాలను నిలిపేసిన కేసుల్లో తక్షణమే కేసులు నమోదు చేయాల్సి వుంటుందన్నారు. సైబర్ నేరాల్లోని నేరస్తులకు సంబంధించిన పి.టి వారెంట్లను పరిష్కరించడం, నిలిపివేసిన స్కెబర్ నేరగాళ్ళ బ్యాంక్ ఖాతాలోని డబ్బు తిరిగి బాధితులకు అందేవిధంగా, అధికారులు ప్రభుత్వం సూచించిన ఎస్.ఓ.పిని అనుసరిస్తూ, భాధితులకు సత్వరమే న్యాయం అందించేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధానంగా ప్రజలు సైబర్ నేరాలకు గురౌవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరిగే తీరు తెన్నులపై ప్రజలతో పాటు విధ్యార్థులు, యువతకు తెలియజేసే విధంగా సైబర్ వారియర్లు ముమ్మరంగా అవగహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను పరిష్కరించే దిశగా స్టేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సైబర్ క్రైమ్స్ విభాగం ఏసిపి విజయ్ కుమార్, వర్టికల్స్ ఇన్‌చార్జ్ ఏసిపి జనార్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్ స్పెక్టర్ రవి, ఎస్.ఐలు చరణ్, శివ, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

## - వైఎస్ చిత్రపటానికి ఘనంగా నివాళులు



**వర్ధన్నపేట, జులై 8,(జర్నలిస్ట్ వార్త):** మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సోమవారం వర్ధన్నపేట కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న అధ్యక్షతన వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు ఆధ్వర్యంలో ఇల్లందు గ్రామంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారు గొప్పవారు కావాలని, రైతును రాజును చేయాలని కలలుగన్న నాయకులు వైఎస్ అన్నారు. కన్న కలల్ని సహకారం చేసిన నాయకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటూ కొనియాడారు. సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి, అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాడు ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి తెచ్చిన నాయకులు వైయస్ఆర్ మాత్రమేనని గుర్తు చేశారు. ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు, ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువు అందించారని అన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, జిల్లా నాయకులు జక్కి గోపాల్, మండల నాయకులు గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, నాంపల్లి శ్రీనివాస్, గద్దల పెద్ద శ్రీనివాస్, జోగుల పరుశరాములు, రాములు, సాతుపల్లి భాస్కర్, లెల్లెల యాకనాథం తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జన్మదినోత్సవ వేడుకలు

## - నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, జులై 8,(జర్నలిస్ట్ వార్త):
రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ జలయజ్ఞ ప్రదాత, పేదల పెన్నిధి దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచాలు పేల్చి, ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పజలి ఘటించి, కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదులక%శీ%టి రవీందర్ రెడ్డి, కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, ఎస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎండి అఫ్రోజ్ ఖాన్, మచ్చ రమేష్, జైపాల్ రెడ్డి, ఉల్లంగుల యాదగిరి, ఉల్లంగుల నర్సయ్య, దుబ్బెట బాబు, భగవాన్, సుదర్శన్ రెడ్డి, మచ్చ లక్ష్మీనారాయణ, గుగులోతు శీను, భూక్య సమ్మయ్య, గౌస్ ఖాన్, కిషన్, యాకూబ్, తీరని ప్రవీణ్, డిజె శీను, కుంట రాజు, చెడుపాక రాజు, గజ్జి శ్రీనివాస్, చిర్ర శ్రీధర్, రఫీ, గజేంద్ర రెడ్డి, ప్రశాంత్ పిండింటి రవీందర్ రామ్మూర్తి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేను కూడా మంత్రి పదవి ఆశిస్తున్నా : విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్:జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
తాను కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన సీఎల్పీలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. తనకు మంత్రి పదవి కావాలని సిఎంను అడిగానని దానికి సిఎం కూడా సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పారు. గొల్ల,కుర్మలకు మంత్రిపదవి ఇవ్వాలని సిఎం, డిప్యూటీ సిఎం, మిగతా మంత్రులను కూడా కలిశానని ఆయన అన్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రిపదవులున్నాయని, భువనగిరి సెగ్మెంట్ పరిధిలో ఒక్కరికీ లేదన్నారు. భువనగిరి నియోజకవర్గ పరిధిలో తనకు అవకాశం కల్పించాలని కోరినట్టు ఆయన చెప్పారు. ఎన్నడూ గొల్ల,కుర్మలు లేకుండా మంత్రి వర్గం లేదని ఐలయ్య గుర్తు చేశారు.గొల్ల కుర్మల ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. గొల్ల,కుర్మలకు మంత్రివర్గంలో చోటు కల్పించడంతో పాటు ఎమ్మెల్సీ, ఒక అడ్వైయిజర్ పోస్టు, ఐదు కార్పొరేషన్లు, పిసిసి చీఫ్ పోస్టు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎపిలో ముగ్గురికి మంత్రి వర్గంలో ఛాన్స్ ఇచ్చారని అన్నారు. 50 లక్షల పై చిలుకు జనాభా



వున్న గొల్ల,కుర్మలకు ప్రభుత్వంలో పదవులు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవరొచ్చినా చేర్చుకుంటామని ఆయన చెప్పారు. తనకు సిఎం రేవంత్ రెడ్డిపై నమ్మకం ఉందని, మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నానని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌ను ఆదుకుంది గొల్ల, కురుమలేనని కెసిఆర్ గొర్లుబర్లు ఇచ్చినా ఓడగొట్టారని ఆయన వివరించారు.

# పీర్జాదిగూడలో ఉద్రిక్తత

**హైదరాబాద్:జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి సాలార్జంగ్ కంచెలోని సర్వే నెంబరు 1లోని సీలింగ్ భూముల్లో చేపట్టిన నిర్మాణాలను సోమవారం ఉదయం రెవెన్యూ అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేశారు. ఈ కూల్చివేతల సందర్భంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నా యకులు అధిక సంఖ్యలో చేరుకుని కూల్చివేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. మేడిపల్లి తహసీల్దార్ హసీనా ఆధ్వర్యంలో చేపట్టి న ఈ కార్యక్రమానికి మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం త హసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకై కబ్జాదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ పార్టీ మేయర్‌ను దించేందుకు మాజీ ఎ మ్మె ల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డి అనేక రకాల కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కార్పొరేటర్లను కాంగ్రెస్‌లో చేర్చుకుని మరికొందరి కోసం ప్రయత్నాలు చేశారని కానీ వారు పార్టీకి విధేయులుగా ఉండి పార్టీ మారకపోవడంతో ఆస్తులకు నష్టం కలిగించేలా భయభ్రాంతులకు గురి చేస్తూ అన్ని రకాల అనుమతులు ఉన్న ఈ నిర్మాణాలను సీలింగ్ ల్యాండ్ పేరుతో కూల్చివేతల కార్యక్రమం చేపట్టారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని అన్నారు. కేవలం తనను మేయర్ పదవీ నుండి దించి తన అల్లుడు అమర్ సింగ్‌ను మేయర్ చేయడానికి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అరాచక రాజకీయానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు.



### కాంగ్రెస్ దుర్మార్గాన్ని అడ్డుకుంటాం: మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

అక్రమ కట్టడాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చిరుద్యోగుల ఇళు కూల్చివేస్తోందని ఆరోపించారు. సాయిప్రియలో చిన్న చిన్న ఉద్యోగులు, నిరుపేదలు 30 ఏ ళ్ల కిందట భూములు కొనుగోలు చేశారు. కాంగ్రెస్ రాగానే అక్కడున్న నిర్మాణాలను అకారణంగా కూల్చేశారు. భూముల ధరలు పెరిగాయని ఇప్పుడు కూల్చివేయటం దారుణం. అవి అక్రమ భూములు అయితే.. ఆనాడు ఇళ్ల నిర్మాణానికి, గృహ రుణాలకు ఎలా అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పా లి. సమస్య ఉత్పన్నమైతే పరిష్కరించాల్సిన ప్రభుత్వం హింసకు గురిచేయడం సబబు కాదు. కాంగ్రెస్ వైఖరి వల్ల 300 మంది రోడ్డున పడ్డారు. 30, 40 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూముల విషయంలో ఇప్పుడు కలగజేసుకోవటం సరికాదు. పీర్జాదిగూడలో పేదల ఇళ్లు కూల్చేయడం దారుణం. ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాన్ని కచ్చితంగా అడ్డుకుంటుందని ఈటల స్పష్టం చేశారు.

# ఏపీ టెట్ షెడ్యూల్ విడుదల!

**-రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది.**

**-అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. నవంబర్ 2న ఫలితాలు విడుదల చేస్తారు.**

అమరావతి **జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురింపజేసిన ప్రభుత్వం అందుకు అనుగుణమైన నిర్ణయాలు చకచకా తీసుకుంటోంది. డీఎస్సీకి ముందు నిర్వహించే టెట్‌కు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించగా ఆ షెడ్యూల్‌ను ఇప్పుడు సవరించింది. ఆగస్టు 3 వరకు టెట్ దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించింది. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 20 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 2న ఫలితాలు విడుదల చేస్తారు.
16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీకి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జులై 2న టెట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు మరింత గడువు ఇస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టెట్ షెడ్యూల్‌లో పలు మార్పులతో సోమవారం సవరించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉండగా వాటిని అక్టోబర్ 3 నుంచి 20 వరకు నిర్వహించాలని నిర్ణయించింది. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే.
ఏపీ టెట్ సిలబస్ గురించి అపోహలు వద్దని విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ సూచించారు. టెట్ నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులిటెన్, షెడ్యూల్, సిలబస్ వివరాలు వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 2024 టెట్ సిలబస్ ఆధారంగా పరీక్షకు అభ్యర్థులు సన్నద్ధం కావాలి పేర్కొన్నారు. పాత సిలబస్ ఆన్‌లైన్‌లో ఉంచినట్లుగా జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, అభ్యర్థులు ఎలాంటి అపోహలు పడొద్దన్నారు. ఫిబ్రవరిలో నిర్వహించిన టెట్ సిలబస్‌నే ప్రస్తుత టెట్‌కు కూడా నిర్ధారించామని, అందువలన దానిని వెబ్?సైట్?లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ సిలబస్ ఆధారంగానే అభ్యర్థులు టెట్?కు సన్నద్ధం కావాలని సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

# పర్యావరణహితంగా వేడుకలు... ఉత్సవాలు చేసుకొంటే మేలు.!

**-వినాయక చవితికి మట్టి వినాయకులను పూజించేలా ప్రజలకు అవగాహన.**

**-ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .**



అమరావతి **జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు చేస్తూ ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు నిర్మాణాత్మక సూచనలు, అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి పలు సూచనలు, అభిప్రాయాలూ శ్రీ పవన్ కళ్యాణ్ కార్యాలయానికి అందుతున్నాయి. తమ అనుభవాలను తెలియచేస్తూ నివేదికలు పంపిస్తున్నారు. ఆదివారం మంగళగిరిలో శ్రీ పవన్ కళ్యాణ్ నివాసంలో ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు శ్రీ విజయ రామ్ కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిల్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా...
ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని మన వేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలు పూజించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాము. అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తున్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే అవి వ్యర్థాల నిర్వహణ కూడా సులభం. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నాము" అన్నారు.

# 16వ తేదీలోగా అఫిడవిట్లు ఇవ్వండి



హైదరాబాద్**జూలై 08: జర్నలిస్టు జర్నీ న్యూస్:**
కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంపై జస్టిస్ పి.సి.ఘోష్ కమీషన్ విచారణను మరింత పకడ్బందీగా చేపట్టింది. సోమవారం ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన పంప్‌హౌస్ ఇంజనీర్లను విచారించింది. అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయి వరకూ లక్ష్మీ , సరస్వతి , పార్వతి పం ప్‌హౌస్‌లకు చెందిన మొత్తం 14మంది ఇంజనీర్లు కమీషన్ ముందు హాజరయ్యారు. కంపెనీల ప్రతినిధులు కూడా విచారణకు హాజరు కాగా వారినుంచి అవసరమైన వివరాలను సేకరించింది. అన్ని అం శాలకు సంబంధించి అఫిడవిట్ల రూపంలో దాఖలు చేయాలని కమీషన్ ఆదేశించింది. ఈ నెల 16వరకు ఇందుకు గడువు ఇస్తున్నట్టు తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు ఆనకట్టలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, తదుపరి సాక్ష్యాల నమోదుకు సిద్ధమవుతోంది. నీటి పారుదల శాఖ ఇంజినీర్లతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి వచ్చిన అఫిడవిట్లను ప్రస్తుతం విశ్లేషిస్తున్నారు. ఆ తర్వాత అందులోని అంశాల ఆధారంగా నోటీసులు జారీ చేసి సాక్ష్యాలు నమోదు చేస్తారు. అనంతరం బహిరంగ విచారణ ప్రక్రియ నిర్వహించనున్నారు.
విచారణ ప్రక్రియలో భాగంగా కమిషన్ ముందు హాజరైన వారిలో లక్ష్మీ, సరస్వతి, పార్వతీ పంప్‌హౌస్‌లకు చెందిన ఇంజినీర్లు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు. వారి నుంచి అవసరమైన వివరాలు, సమాచారం తీసుకున్న కమిషన్, వారిని కూడా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో ఇచ్చిన నివేదికను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కమిషన్‌కు అధికారికంగా సమర్పించింది. నివేదికను పరిశీలించిన తర్వాత అందులోని అంశాల ఆధారంగా కాగ్ అధికారులను పిలిచి పూర్తి వివరాలను తీసుకునే ఆలోచనలో కమిషన్ ఉంది. కమిషన్‌కు సహాయకారిగా ఉండేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా మూడు ఆనకట్టలకు సంబంధించి తమ అధ్యయన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్‌కు సమర్పించారు. అటు తుది నివేదిక ఇవ్వాలని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ, విజిలెన్స్ విభాగాన్ని కమిషన్ మరోమారు ఆదేశించింది. కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా కమిషన్ ఆదేశించింది.
ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో పాటు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని దస్త్రాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిషన్ ఇటీవల ఆదేశించింది. రెండు వారాల్లోగా అన్ని దస్త్రాలు ఇవ్వాలని నీటి పారుదల శాఖకు స్పష్టం చేసింది. తుది నివేదికలు ఇవ్వాలని విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. ఈ మేరకు ఎన్డీఎస్ఏ ఛైర్మన్‌తో ఆయన మాట్లాడినట్లు సమాచారం. పుణేలోని సీడబ్ల్యూపీఆర్ఎస్‌కు కమిషన్ ఓ ప్రతినిధిని పంపి అధ్యయనం చేయించింది.

# నాణ్యత లేని గుడ్ల పంపిణీపై మంత్రి సీతక్క సీరియస్!..

## కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు



హైదరాబాద్ **జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
అంగన్వాడీల్లో నాణ్యత లేని గుడ్ల పంపిణీపై సీరియస్ అయిన మంత్రి సీతక్క.. నాసిరకం వస్తువులు సరఫరా చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇవ్వాళ డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై అధికారులను నివేధిక కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు సరఫరా అవుతున్నాయన్న వార్తలపై సీతక్క సీరియస్ అయ్యారు. నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలకు మంచి గుడ్లు సప్లై అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గుడ్లు నాణ్యమైనవిగా కనిపించకుంటే వాటిని తిరస్కరించాలని అంగన్వాడీలకు సూచించారు. అలా చేయకుంటే అంగన్వాడీ టీచర్లు, స్థానిక అధికారులను బాధ్యులను చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు వస్తువుల సరఫరా చేసే కాంట్రాక్టర్ల గడువును గత ప్రభుత్వం మరో రేండేళ్లకు పొడిగించడం వల్ల కాంట్రాక్టర్లు అవకతవకలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం కాంట్రాక్టర్ల గడువును తగ్గించే యోచనలో ఉందని తెలిపారు. ఇకనుంచి క్వాలిటీ చెకింగ్ కోసం జిల్లాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ వస్తారని, వారు నిరంతరం తనిఖీలు చేస్తారని మంత్రి అన్నారు. నాణ్యత లేని ఆహార సరఫరా వల్ల చిన్నపిల్లలు, బాలింతలు ఆనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, నాణ్యమైన గుడ్లు, నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

# నీట్ లీక్ నిజమే

- పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని భావిస్తే తిరిగి టెస్ట్ నిర్వహణకు ఆదేశిస్తాం
- లీక్ అయిన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా?
- సుప్రీం కీలక వ్యాఖ్యలు
- విచారణ 11కు వాయిదా



న్యూఢిల్లీ**జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
నీట్ యుజి 2024 వైద్య ప్రవేశ పరీక్ష పవిత్రత 'కోల్పోతే', ప్రశ్న పత్రం లీక్ గురించి సా మాజిక మాధ్యమం ద్వారా ప్రచారం జరిగినట్లయితే తిరిగి పరీక్ష నిర్వహణకు ఆదేశించవలసి వస్తుందని సుప్రీం కోర్టు సోమవారం సుస్పష్టం చేసింది. ప్రశ్న పత్రం లీక్ కనుక టెలిగ్రామ్, వా ట్సాప్, ఎలక్ట్రానిక్ పద్ధతుల్లో జరిగినట్లయితే, అ ది 'దావానలంలా వ్యాపిస్తుంది' అని ప్రధాన న్యా యమూర్తి డివై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ప్రశ్న పత్రం లీక్ అ యిందన్నది మాత్రంసుస్పష్టం' అని న్యాయమూర్తులు జెబి పార్డీవాలా, మనోజ్ మిశ్రాలతో కూ డిన బెంచ్ తెలియజేసింది. ప్రశ్నపత్రం లీకైన సమయం, లీక్‌కు, అసలు పరీక్షకు మధ్య వ్యవధి గురించి ఎన్‌టిఎ, సిబిఐ నుంచి సమాచారాన్ని కోర్టు కోరింది. ఇంత వరకు గుర్తించిన దోషుల సంఖ్య, ప్రశ్న పత్రం లీక్‌కు అనుసరించిన పద్ధతి గురించిన వివరాలు కూడా కావాలని బెంచ్ కోరింది. తిరిగి పరీక్ష నిర్వహించడం 'చివరి మార్గం' అవుతుందని బెంచ్ సూచించింది.
67 మంది అభ్యర్థులు 720/720 సాధించినందున కొన్ని 'ఎర్ర జెండాలు' ఉన్నాయని బెంచ్ వ్యాఖ్యానించింది. 'గత సంవత్సరాల్లో ఆ దామాషా చాలా తక్కువగా ఉంది' అని బెంచ్ తెలిపింది. ప్రశ్న పత్రం లీక్ వల్ల ఎంత మంది లబ్ధి పొందారో, వారిపై కేంద్రం ఏ చర్యలు తీసుకున్నదో తాము తెలుసుకోవాలని అనుకుంటున్నామని సర్వోన్నత న్యాయస్థానం చెప్పింది. 'ఎందరు దోషుల ఫలితాలు నిలిపివేశారు? అటువంటి లబ్ధిదారులు ఏ ప్రాంతం వారో తెలుసుకోవాలని అనుకుంటున్నాం' అని కోర్టు చెప్పింది. వివాదాస్పద పరీక్షను రద్దు చేయకుండా కేంద్రాన్ని, ఎన్‌టిఎను నిరోధించాలని కోరుతూ గుజరాత్‌కు చెందిన పాసైన నీటి యుజి అభ్యర్థులు 50 మందికి పైగా విడిగా దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా బెంచ్ విచారిస్తున్నది. ఒక పిటిషనర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులు తమ వాదనలు ప్రారంభించారు. ప్రశ్న పత్రం లీక్, ఒఎంఆర్ షీట్‌లో మార్పులు చేర్పులు, బోగస్ వ్యక్తుల హాజరు,వంచన వంటి కారణాలపై పరీక్ష రద్దును తాము కోరుతున్నట్లు వారు తెలిపారు. పరీక్షను రద్దు చేయడం 'బెడిసి కొడుతుంది' అని, పరీక్ష విశ్వసనీయతకు పెద్ద ఎత్తున భంగం కలిగిందనేందుకు దాఖలా ఏదీ లేని కారణంగా లక్షలాది మంది నిజాయతీ అభ్యర్థుల అవకాశాలను 'తీవ్రంగా దెబ్బ తీస్తుంది' అని కేంద్రం, నీట్ యుజి నిర్వహించే ఎన్‌టిఎ తమ అఫిడవిట్ల ద్వారా ఇటీవల సర్వోన్నత న్యాయస్థానానికి స్పష్టం చేశాయి.

# సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్సీ చల్లా



హైదరాబాద్:**జులై 8,(జర్నలిస్ట్ వార్త):**
బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఎమ్మెల్సీ చల్లా భేటీ అయ్యారు. ఇటీవల పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో సిఎంతో చల్లా భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో చల్లా కూడా హస్తం తీర్థం పుచ్చుకోబోతున్నారంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమస్యలపై చల్లా, సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీంతోపాటు రాయచూర్ నుంచి శ్రీశైలం వరకు రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయాలని, ఆర్డీఎస్ కింద రిజర్వాయర్లు,నెట్టెంపాడు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని చల్లా సిఎం రేవంత్‌ను కోరారు. గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల వారికి కర్నూల్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ వర్తింపజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వారం, పది రోజులుగా అలంపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడు, ఆ పార్టీ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరతారని హస్తం పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.




# జై హనుమాన్‌లో హనుమంతుడిగా మెగా హీరో.?

ఈ ఏడాది హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రోడ క్షన్ పనులు జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఎవరంటూ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాలో మొదట హనుమంతుడిగా టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి కనిపించబోతున్నట్లు.. ఆ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో కనిపించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హనుమాన్ నిర్మాత చైతన్యరెడ్డి హనుమాన్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డితో కలిసి ఆమె నిర్మించిన చిత్రం 'డార్లింగ్'. అశ్విన్‌రామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా చైతన్యరెడ్డి విలేకరులతో ముచ్చటించారు. డార్లింగ్ మూవీతో పాటు హనుమాన్ సినిమాపై రిపోర్టర్లు ప్రశ్నలు అడుగగా.. ఆమె సమాధానమిస్తూ.. జై హనుమాన్ సినిమాలో హనుమంతుడి పాత్ర ఎవరు నటిస్తారనే విషయం మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. మా జర్నీని మొదలుపెట్టించింది హనుమానే, ఆయన వల్లే ముందుకు వెళ్తున్నామని చైతన్యరెడ్డి అన్నారు. ఆయన తన పాత్రలో ఏ హీరోని చూడాలనుకుంటే ఆ హీరోతోనే సినిమా జరుగుతుంది అయితే నా పర్సనల్ ఫస్ట్ ప్రిఫరెన్స్ మాత్రం రామ్ చరణ్ కి ఉంటుంది లేదా ఆయన తండ్రి చిరంజీవి నటించిన బాగుంటుందని ఆమె అన్నారు. ఇప్పుడే 'జై హనుమాన్' ప్రీప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది. 'హను-మాన్'ని మించేలా ఈ సినిమా ఉంటుంది. ఇందులో హనుమంతుడి పాత్ర ఎవరు చేస్తారనేది ఆ హనుమంతుడే డిసైడ్ చేస్తారు' అని చైతన్యరెడ్డి చెప్పారు.

# డబ్బింగ్ పనుల్లో తారక్ దేవర

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌లో రోల్‌లో నటిస్తోన్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవర రెండు పార్టులుగా విడుదల కానుండగా.. పార్టు 1 సెప్టెంబర్27 న గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూ అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. దేవర డబ్బింగ్ కార్యక్రమాల్లో బిజీగా ఉందని ఇప్పటికే ఓ అప్‌డేట్ బయటకు వచ్చిందని తెలిసిందే. తాజాగా వన్ ఆఫ్ ది సపోర్టింగ్ రోల్ పోషిస్తోన్న హిమజ ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేసింది. హిమజ డబ్బింగ్ సెషన్‌లో స్టిల్ ఒకటి ఇన్ స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. తన పాత్రకు డబ్బింగ్ చెప్పుకుంటున్నట్టు తెలియజేసింది హిమజ. మరోవైపు దేవర షూటింగ్ కూడా జెట్ స్పీడ్‌లో కొనసాగుతోంది. దేవర నుంచి అనిరుధ్ రవిచందర్ కంపోజ్‌లో ఇప్పటికే లాంఛ్ చేసిన ఫియర్ సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తూ.. మిలియన్లకుపైగా వ్యూస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మరోవైపు గ్లింప్స్ కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జాన్వీకి దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# లేడి పోలీస్‌లో ప్రియాంక మోహన్

స్టార్ హీరో నాని నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుండగా.. ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు మూవీ నుంచి ప్రియాంక అరుళ్ మోహన్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో ప్రియాంక మోహన్ లేడి పోలీస్ చారులత పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని - వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# మరోసారి 'డాన్' కాంబినేషన్?

హీరో శివకార్తికేయన్ దర్శకుడు శిబి చక్రవర్తి మరోమారు కలిసి పని చేయనున్నారు. 2022లో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'డాన్' చిత్రం సూపర్‌డూపర్ హిట్ సాధించింది. కలెక్షన్లపరంగా నిర్మాతకు భారీగా లాభాలు తెచ్చిపెట్టింది. ఇందులో ఎస్‌జే సూర్య ఓ ముఖ్యపాత్ర పోషించారు. ఇపుడు ఈ 'డాన్' కాంబో మరోమారు రిపీట్ కానుందని కోలీవుడ్‌లో వర్గాల సమాచారం. శివకార్తికేయన్ 24వ సినిమాగా తెరకెక్కనున్న ఈ సినిమాకు 'బాస్' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు, రష్మిక మందన్నాను హీరోయిన్‌గా ఎంపిక చేయనున్నట్టు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన చేయనున్నారు. ఈ చిత్రం తర్వాత ప్రస్తుతం విజయ్‌తో గోట్ సినిమా చేస్తున్న వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఎ%ూఖ%25 చిత్రంలో నటించనున్నారు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం శివకార్తికేయన్ నటిస్తున్న రెండు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది. వీటిలో ఒకటి రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించిన 'అమరన్' ఒకటి. ఈ సినిమాను సెప్టెంబరు 27వ తేదీన విడుదల చేయనున్నారు. ఇందులో సాయిపల్లవి హీరోయిన్. అలాగే, ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించారు. ఈ సినిమా చిత్రీకరణ పనులు శరవేగంగా సాగుతుండగా హీరో శివకార్తికేయన్ తన 24వ చిత్రంపై దృష్టిని కేంద్రీకరించారు.






# పెళ్లాం అపరిచితురాలు అయితే.. ఆసక్తికరంగా ప్రియదర్శి 'డార్లింగ్' ట్రైలర్

టాలీవుడ్ యువ నటుడు ప్రియదర్శి, నభా నటేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'డార్లింగ్'. ఈ సినిమాకు అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తుండగా.. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమాను జూలై 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పెళ్లి చేసుకొని పారిస్‌కి హనీమూన్‌కు వెళ్లాలని గోల్ పెట్టుకున్న యువకుడు ఒక యువతిని పెళ్లి చేసుకోగా ఆ యువతికి స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ (అపరిచితుడు మూవీలో విక్రమ్ లాగా) ఉంటుంది. అయితే స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న అమ్మయిన చేసుకున్న అతడు భార్య చేతిలో కీలు బొమ్మగా ఎలా మారాడు. చివరికి ఏం అయ్యింది అనేది సినిమా స్టోరీ. పెళ్లి చూపులు, కీడకోలా ఫేమ్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల, మోయిన్, శివా రెడ్డి, మురళీధర్ గౌడ్, కళ్యాణి రాజ్, సునీత మనోహర్, ముళ్లపూడి రాజేశ్వరి, అభిజ్ఞ, జీవన్, కృష్ణ తేజ, విష్ణు, సంజయ్ స్వరూప్, రఘుబాబు, ప్రియాంక, స్వప్నిక, శివరంజని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.